క్లుప్తంగా

అథ్లెటిక్స్‌లో జిల్లా వాసులకు పతకాలు



లక్ష్మి



లక్ష్మణ్



బహుట బేల

సిరిసిల్లకల్చరల్: ఈనెల 4,5 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లావాసులు పలువురు ప్రతిభ కనబర్చారు. లావణ్య ఐదు కిలోమీటర్ల నడకలో గోల్డ్ మెడల్, బహుట బేల 1500 మీటర్లు, 800 మీటర్ల పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్, ఎం లక్ష్మి 1500 మీటర్ల పోటీలో సిల్వర్ మెడల్, 800 మీటర్ల పోటీల్లో కాంస్యం, జి శేఖర్ 200 మీటర్ల పోటీల్లో గోల్డ్, జి. రామచంద్రం లాంగ్‌జంప్‌లో సిల్వర్ మెడల్, 100 మీటర్ల పోటీల్లో కాంస్య పతకం, ఎం.లక్ష్మణ్ 110 హార్డల్స్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. కేరళ రాష్ట్రం తిరుచూరులోని కున్నంకులంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి, కార్యదర్శి ప్రభుకుమార్ అభినందించారు. జాతీయస్థాయిలో రాణించాలని సంఘం ప్రతినిధులు గొట్టెముక్కల శేఖర్, సీహెచ్ మునీందర్‌రెడ్డి ఆకాంక్షించారు.

'రాజన్న ఆలయంపై నిర్లక్ష్యం తగదు'

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలో సిబ్బంది కొరత ఉందని, తద్వారా భక్తులకు అసౌకర్యం కలుగుతున్నా రాష్ట్ర దేవాదాయ శాఖ, ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా రాష్ట్ర దేవాలయాల ఉద్యోగుల బదిలీలు దేవాదాయశాఖ చేపట్టిందనీ, ఈ నేపథ్యంలో రాజన్న ఆలయంలో పనిచేస్తున్న యాదగిరిగుట్ట నుంచి బదిలీపై వచ్చిన ఏఈవో రమేశ్‌బాబు, పర్యవేక్షకులు శ్రీలత, రాజన్‌బాబులు ఏవేవో కారణాలతో తిరిగి యాదగిరిగుట్ట ఆలయానికి బదిలీ చేశారన్నారు. దీంతో రాజన్న ఆలయంలో సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. మహాశివరాత్రి జాతర మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడి సిబ్బందిని తిరిగి రప్పించి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

దమ్మన్నపేటలో 'పోలీస్ అక్క'



అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, షీటీంల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వెంకట్రావుపల్లిలో..

బోయినపల్లి: వెంకట్రావుపల్లి హైస్కూల్‌లో ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సేఫ్‌టచ్ అండ్ అన్ సేఫ్ టచ్‌పై అవగాహన కల్పించారు. 100 డయల్ గురించి వివరించారు. ఆకతాయిలు వేధిస్తే షీటీంకు ఫిర్యాదు చేయాలన్నారు. డబ్ల్యూపీసీ పింకిల్‌యాదవ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ



స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం కిషన్‌దాస్‌పేట ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో కృష్ణహరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు భట్టారి సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు నరేశ్, రజిత, ప్రశాంత్, నాయకుడు ఒగ్గు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేసిన హోంగార్డు

వేములవాడ: రాజన్న దర్శనానికి సోమవారం దాదాపు 50వేల మంది భక్తులు తరలిరావడంతో ఒక్కో భక్తుడి దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పట్టింది. రద్దీ ఎక్కువగా ఉండడంతో క్యూలైన్ల వద్ద విధులు నిర్వహించే ఓ హోంగార్డు డబ్బులు తీసుకుని పంపించినట్లు ఈవోకు ఫిర్యాదు అందింది. దీంతో ఈవో వినోద్‌రెడ్డి, ఏఈవో శ్రీనివాస్ హోంగార్డును పిలిపించి మందలించి అక్కడి నుంచి విధులు మరో చోటికి మార్పించేశారు.

ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా ?

బోయినపల్లి: బోయినపల్లి నుంచి రామన్నపేట వెళ్లేదారిలో రోడ్డుపక్కన మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కాగా మరమ్మతులో భాగంగా తవ్విన గుంత ప్రమాదకరంగా మారింది. రామన్నపేటకు వెళ్లే మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అయి మరమ్మతు కోసం గుంత తవ్వినట్లు చెబుతున్నారు. పనులు పూర్తికాకపోవడంతో గుంత లీకేజీ నీటితో నిండిపోయింది. ఇక్కడ ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనదారులు రాత్రిపూట గుంతలో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.



రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



సిరిసిల్ల టౌన్: మాట్లాడుతున్న సీఐ కృష్ణ



బోయినపల్లి : విద్యార్థులతో ర్యాలీ తీస్తున్న పోలీసులు



కోనరావుపేట : అంబేడ్కర్ విగ్రహం వద్ద మానవహారంగా విద్యార్థులు



ఎల్లారెడ్డిపేటలో..

సిరిసిల్లటౌన్:వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ కోరారు. సిరిసిల్ల డిపోలో సోమవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డిపో మేనేజర్ ప్రకాశ్‌రావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవర్లు మద్యంతాగి వాహనాలు నడపవద్దన్నారు. ట్రాఫిక్ ఎస్సై రమేశ్ మాట్లాడుతూ.. సైన్ బోర్డులు గమనిస్తూ టీ జంక్షన్‌ల వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు నక్క శ్రీనివాస్, రాజేశం, రామకృష్ణ, వేణు, రాజేందర్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: రోడ్డు భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట హైస్కూల్‌లో ఎస్సై మారుతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో కిషన్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: రోడ్డు భద్రతను అందరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని జిల్లా వాహన తనిఖీ అధికారి వంశీధర్, ఎస్సై రమాకాంత్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో కలిసి మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్‌లోని సిరిసిల్ల- కామారెడ్డి ప్రధాన రహదారిపై విద్యార్థులు మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వాహన తనిఖీ ఉప అధికారి పృథ్వీరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోనరావుపేట: రోడ్డు భద్రతా నియమాలపై కోనరావుపేటలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్, జగన్, మహిళా కానిస్టేబుల్ సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని పోలీసులు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: వాహనదారులు హెల్మెట్ ధరించాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు.విద్యార్థులతో పోలీసులు మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్సై శ్రీకాంత్‌గౌడ్, పీడీ సంపత్‌రావు, హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

బోయినపల్లి : వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై పృథ్వీధర్ గౌడ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఆనంద్‌విద్యానికేత్ విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏఎస్సై మోతీరామ్, హెడ్ కానిస్టేబుల్ గంగారామ్, ఉమెన్ పోలీస్ పింకిల్ యాదవ్, ఆనంద్ విద్యానికేతన్ కరస్పాండెంట్ తదితరులున్నారు.

గంభీరావుపేట: గంభీరావు పేట, ముస్తాబాద్ మండలకేంద్రాల్లో ఎస్సైలు శ్రీకాంత్, గణేశ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

రుద్రంగి: వాహనాలు హెల్మెట్ ధరించాలని ఏఎస్సై కన్నీరాం సూచించారు. నేషనల్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. రుద్రంగి జెడ్పీ హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్, కేరళ స్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో ఎస్సై ఎల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అక్క కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట : సైబర్ నేరాలపై యువకులు అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. తిప్పాపూర్‌లో సోమవారం రాత్రి 7 గంటలకు మీకోసం పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డయల్ 100 గురించి సీఐ వివరించారు. మూఢ నమ్మకాలు వీడాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్, వీపీవో శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సెంట్రల్ మినిస్టర్ తాలూకా..!



బోయినపల్లిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

బోయినపల్లి: మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్త 'సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్ తాలూకా' అని ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం చర్చనీయంగా మారింది. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి ఫ్లెక్సీలు వెలసిన విషయం తెలిసిందే. ఇటీవల మండలంలో ఫ్లెక్సీల సంస్కృతి పెరిగిపోయింది. బస్టాండ్ ప్రాంతంలో స్థానిక యువనాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఫ్లెక్సీ వెలిసింది.

విద్యార్థులకు అవగాహన



వేములవాడఅర్బన్: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో హెడ్‌కానిస్టేబుల్ లత విద్యార్థులకు రోడ్డు భద్రత, నేరాలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడులు జరిగితే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

సిరిసిల్లకల్చరల్: జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌లో ఆదివారం అర్ధరాత్రి ఓ ఇల్లు దగ్ధమైంది. నేత కార్మికుడు ఎక్కల్‌దేవి రాజేశం, కనకవ్వకు చెందిన ఇంట్లో రిఫ్రిజరేటర్ షార్ట్ సర్క్యూట్‌కు గురైంది. దీంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఇంట్లోని రూ.75వేల నగదు కాలిపోయింది. పది తులాలకు పైగా వెండి ఆభరణాలు కరిగి ముద్దయ్యాయి. నిత్యావసర సరుకులు, దుస్తులు, ఇతర సామగ్రి దగ్ధమైంది.

నూతన కార్యవర్గం

కోనరావుపేట: మామిడిపల్లి మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా సాసాల రాజారాం ఎన్నికయ్యారు. సోమవారం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సాసాల గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్లారెడ్డి, కార్యదర్శిగా సాసాల చిన్న మల్లేశం, కోశాధికారిగా రాజయ్య ఎన్నికయ్యారు. వీరితో పాటు ఇటీవల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన మల్లారెడ్డిని సన్మానించారు.

సభను విజయవంతం చేయాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కోనరావుపేట: మండలంలోని మరిమడ్లలో ఈనెల 24న నిర్వహించనున్న లక్ష డప్పులు -వెయ్యి గొంతులు కార్యక్రమ సన్నాహక సభను విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ మాట్ల అశోక్ కోరారు. మరిమడ్లలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా 24న మరిమడ్లలో సన్నాహక సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి మంద కృష్ణ మాదిగ, తదితరులు హాజరవుతున్నారన్నారు. జింక సుధాకర్, కుమ్మరి వేణు, మనోజ్, లక్ష్మీరాజం, ఎనివాస్, రమేశ్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

● దరఖాస్తుల గడువు పొడిగింపు

సిరిసిల్లకల్చరల్: మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉచితం కుట్టుమిషన్ల కోసం దరఖాస్తు గడువును ఈనెల 25 వరకు పెంచినట్లు ఆశాఖ జిల్లా అధికారిణి ఆర్‌వీ రాధాబాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన క్రైస్తవ మహిళలు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

● వేతనాల విడుదలపై హర్షం

సిరిసిల్లకల్చరల్: సివిల్ సప్లయ్ కార్మికులకు పెంచిన వేతనాలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై ఏఐటీయూసీ కృతజ్ఞతలు తెలిపింది. సోమవారం జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు అజ్జ వేణు, కడారి రాములు మాట్లాడారు. కార్మిక హక్కుల సాధనకు ఎల్లవేళలా ముందుంటామని వేతనాలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

● సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలుగ్రామాల్లో ఏర్పాటు చేసే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవడానికి హాజరుకావాలని కోరారు.

● గ్రామసభల నిర్వహణపై అవగాహన

గంభీరావుపేట: ప్రజాపాలన గ్రామసభల నిర్వహణపై క్షేత్రస్థాయి అధికారులకు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో రాజేందర్, తహసీల్దార్ భూపతి సభలో తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. సమావేశంలో ఎంపీవో రాజేశ్వర్, ఏపీవో అరుణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హరిప్రియ, డిప్యూటీ తహసీల్దార్ అపర్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

● సభ్యత్వ ఫారాలు అందజేత

వేములవాడఅర్బన్: హైదరాబాద్‌లోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్‌రావుకు తెలంగాణ ఉద్యమకారుల సభ్యత ఫారంను కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి సరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

● బస్సు సర్వీస్ ప్రారంభించాలని వినతి

గంభీరావుపేట: సిరిసిల్లనుంచి గంభీరావుపేట మీదుగా రామాయంపేట వెళ్లే బస్సు సర్వీసును మండలంలోని నాగంపేట మీదుగా నడిపేలా చూడాలని గ్రామస్తులు సోమవారం ఆర్టీసీ డీఎం ప్రకాశ్‌రావుకు వినతిపత్రం అందించారు. మాజీ ఎంపీటీసీ నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

● గొర్రెకు ఆపరేషన్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం సంకెపల్లిలోని గొర్రెకు ప్రాణాపాయస్థితిలో ఉండడంతో కాపరి మండల పశువైద్యాధికారి అఖిలాష్‌కు సమాచారం అందించారు. ఆయన చేరుకొని ఆపరేషన్ చేశారు. గొర్రె పిల్ల క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

● రైతుల సంక్షేమానికి కృషిచేయాలి

ఎల్లారెడ్డిపేట: మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం పనిచేయాలని ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం అన్నారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్ ఏఎంసీ పాలకవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల సౌకర్యార్థం రాచర్ల గుండారంలో వ్యవసాయ ఉత్పత్తులను తడవకుండా భద్రపరుచుకునేందుకు గోదాం నిర్మిస్తున్నట్లు తెలిపారు. అందుకు స్థలం కేటాయింపుకు గ్రామస్తులు సహకరించాలన్నారు. మండలంలో మార్కెట్ కమిటీ తరఫున ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, అందుకు పాలకవర్గం సభ్యులు కృషిచేయాలని కోరారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ రాంరెడ్డి, పాలకవర్గం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

● రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఇల్లంతకుంట : వల్లంపట్లకు చెందిన పాత అరుణ్ కుమార్ అక్రమంగా రేషన్‌బియ్యం కొనుగోలు చేస్తూ తరలిస్తుండగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. అతనినుంచి 1500 కిలోలబియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు

● సన్మానం

వేములవాడఅర్బన్: తెలంగాణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామకమైన రెడ్డవేని పర్శ రాములును బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తీగల శ్రీనివాస్, అరుణ్, మల్లేశం, ఎడ్ల నరేందర్, మారవేణి మహేశ్, గడ్డం నరేశ్, రాము, రాజేందర్, నర్సయ్య, సురేశ్ తదితరులు ఉన్నారు.

● సెక్రటరీలను నియమించండి

ఇల్లంతకుంట : మండలంలోని కృష్ణారావుపల్లి, తాళ్లపల్లి, బోటుమీదిపల్లి, వంతడుపుల, నర్సక్కపేట, గ్రామ పంచాయతీలకు పూర్తిస్థాయి కార్యదర్శులను నియమించాలని బీజేపీ మండల నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ బీజేపీ నాయకులు బత్తిని స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్ కుమార్, తదితరులున్నారు.



కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు వెళ్లేదారిలో మురుగుకాలువ నీరు రోడ్డుపై పారుతోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ మురుగులోంచే నడుచుకుంటూ పాఠశాలలకు వెళ్తున్నారు. అధికారులు స్పందించి సమస్యకు పరిష్కరించాలి. -మోకాళ్ల రాజు

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
ఆరిఫ్ పాషా, ఎంపీవో, సెల్ నెం. 99892 49855

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

హెచ్‌ఎంపై దాడిచేసిన వారిని శిక్షించాలి



కోనరావుపేట: నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



గంభీరావుపేట : దమ్మన్నపేట హైస్కూల్‌లో ..

కోనరావుపేట: తుక్కుగూడ హెచ్‌ఎం రాములుపై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...పాఠశాలల్లో ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను టీఆర్‌టీఎఫ్ ఖండిస్తుందన్నారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఆర్టీఎఫ్ నాయకులు విక్కుర్తి హనుమాండ్లు గౌడ్, ప్రధానో పాధ్యాయుడు కన్నా ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు వేముల జ్ఞానేందర్, సంతోష్, సబిత, వనిత, స్వాతి, రాజమణి, రేణుక, ప్రవళిక పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంబలి రాములుపై దాడిని నిరసిస్తూ పెద్ద లింగాపూర్, దాచారం హైస్కూల్‌లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. నిందితులను వెంటనే శిక్షించాలని రాష్ట్ర బీటీఎఫ్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్ డిమాండ్ చేశారు. ఇక్కడ పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు .

గంభీరావుపేట: తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంబలి రాములుపై దాడిని నిరసిస్తూ దమ్మన్నపేట హైస్కూల్‌లో టీఆర్‌టీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులవి కుట్రపూరిత ఆరోపణలు



మాట్లాడుతున్న మాట్ల మధు

తంగళ్లపల్లి: కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మాట్ల మధు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి, అతని అనుచరులు ఆగడాలు ఎక్కువయ్యాయన్నారు. దేశాయిపల్లెలో బీఆర్‌ఎస్ నేతలు భూకబ్జాకు పాల్పడ్డారని అనడం అవాస్తవమన్నారు. 1982లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు అని కూడా తెలియకుండా కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. రేషన్ షాపుల మంజూరు, ప్రభుత్వ భూముల వ్యవహారంలో వసూళ్ల పర్వానికి తెరలేపారన్నారు. మరోసారి కేటీఆర్‌పై అనవసర అసత్య ఆరోపణలు చేస్తే సహించమన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు కొయ్యడ రమేశ్, సిలివేరి చిరంజీవి, అవధూత మహేందర్, కుర్మ రాజయ్య, ప్రేమ్‌కుమార్, వెన్నమనేని అమర్ రావు, నవీన్ రెడ్డి, నరేశ్, రమేశ్, భగవాన్, జీవన్, సయ్యద్ అఫ్రోజ్, రాజేశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం



చెక్కులు పంపిణీ చేస్తున్న చైర్మన్ కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట: రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం పనిచేస్తుందని, రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. సహకార సంఘంలో సోమవారం ఐదుగురు రైతులకు రూ.22 లక్షల రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పెద్దఎత్తున రుణాలు అందిస్తున్నామన్నారు. రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలంటే వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రంగాలైన డెయిరీ, గొర్రెలు, పట్టుపురుగులు, కోళ్లపెంపకం లాంటి వాటిపై దృష్టిసారించాలన్నారు. రుణాల మంజూరుకు కృషిచేసిన డీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, వైస్‌చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు వెంకట నర్సింహరెడ్డి, కోనేటి ఎల్లయ్య, కస్తూరి రామచంద్రారెడ్డి, ల్యాగల సతీశ్, గోగూరి ప్రభాకర్‌రెడ్డి, గంద్ర ప్రభాకర్‌రావు, కనకట్ల సుధాకర్, కార్యదర్శి కిశోర్‌కుమార్, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయండి

సిరిసిల్లకల్చరల్: వెనుకబాటుతనానికి గురైన మాదిగలను ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేసి దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దరువు అంజన్న, ప్రముఖ రచయిత మోహన్ బైరాగి కోరారు. సిరిసిల్ల ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా జరుగుతున్న పోరాటంలో ఎందరో బలయ్యారన్నారు. ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు గుండా థామస్, కానాపురం లక్ష్మణ్, అంబేడ్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు కత్తెరపాక దేవదాస్, గొట్టపల్లి సుధాకర్, సత్యనారాయణ, ఆవునూరి వెంకటరాములు, పశువుల బాలయ్య, పరుశురాములు, పోకల సాయిరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని మాజీ జెడ్పీటీసీ మ్యాకల రవి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విటల్, నాయకులు శ్రీనివాస్, సందీప్ కుమార్ తదితరులు ఉన్నారు.